17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
ఆదివారం 21 జనవరి 2024
పేజీలు : 10

## అక్రమ మట్టి తరలించే వారిపై చర్యలు తీసుకోవాలి




- ప్రభుత్వ భూములు కాపాడాలి
- శాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డి
- ఫెండింగ్ బిల్లులు చెలించాలని సర్పంచ్‌లు వినతి
- మండల సర్వసభ్య సమావేశంలో వెల్లడి

6లో

# చేవెళ్ల ఎంపీ కబ్జాకోరు..!

- చేవెళ్లలో వందల ఎకరాల భూములు కొళ్లగొట్టాడు
- కోళ్ల దాణా, వాటి గుడ్లల్లోనూ స్కామ్ చేశాడు
- హైదరాబాద్‌లో దేవాలయ భూమిని మింగేశాడు
- చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు రంజిత్‌రెడ్డిపై మాజీ ఎమ్మెల్యే రత్నం తీవ్ర విమర్శలు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 20) : అగ్గిపుల్ల, కుక్కపిల్ల కవితకు కాదేదీ అనర్హనం అన్నట్లు... చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు గడ్డం రంజిత్‌రెడ్డి తీరు ఉందని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం ఎద్దేవచేశారు. శనివారం నాడు నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీజేపీ నేతలు రవికుమార్ యాదవ్, తోకల శ్రీనివాసరెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడారు. రత్నం ఎంపీ రంజిత్‌రెడ్డి ఓ పెద్ద కబ్జాకోరని, ఆయన చేవెళ్లలోని పేదల భూములను, ఫిలిం నగర్‌లోని దేవాలయ భూములే కాకుండా ఆఖరుకు తాను చేస్తున్న కోళ్ల వ్యాపారంలోని కోళ్ల దాణ, కోడిగుడ్లల్లోనూ కుంభకోణం చేశారని తూర్పారపట్టారు. అంతేకాకుండా... గోపన్‌పల్లి, నానక్‌రాంగూడలోనూ విలువైన స్థలాలను కొల్లగొట్టాడని, రంజిత్‌రెడ్డి చేవెళ్ల ఎంపీ అనేకంటే... కేటీఆర్ బినామీగానే ఎక్కువ చెలామణి అవుతున్నారని ఆరోపించారు. మిగతా 2లో

## ఖరీఫ్‌కు సంబంధించిన సిఎంఆర్ రైస్ టార్గెట్ వారం రోజుల్లోగా పూర్తి చేయాలి

- మిల్లర్లు తమ టార్గెట్ పూర్తి చేయకుంటే చర్యలు తప్పవు
- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (జనవరి20)ః ఖరీఫ్‌కు సంబంధించిన సిఎంఆర్ రైస్ టార్గెట్ వారం రోజుల్లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచిం చారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఖరీఫ్ కు సంబంధించిన సీఎంఆర్ టార్గెట్ పై రైస్ మిల్లర్లు, పౌరసరఫరాల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాకు నిర్దేశించిన టార్గెట్ కు కనుగుణంగా ఖరీఫ్ టార్గెట్లను పూర్తిచేసి అందజేయలన్నారు. జిల్లాలోని రైస్ మిల్లర్స్ కలిసికట్టుగా, అందరూ ఒకరిని ఒకరు కలుపుకుంటూ టార్గెట్ ను అధిగమించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు.రైస్ మిల్లర్లు అందరూ జిల్లాను యూనిట్ గా తీసుకొని పనిచేయాలని తెలిపారు. మిల్లర్లు తమ టార్గెట్ ను పూర్తి చేయనట్లయితే చర్యలు తప్పవని అన్నారు. పౌరసరఫరాల అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా పనులు చేపట్టాలన్నారు. రైస్ మిల్లర్లు, అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించినట్లయితే రైతులకు లాభసాటిగా ఉంటుందని తెలిపారు.రైతులకు లాభం జరిగే క్రమంలో జిల్లా యంత్రాంగం తమ సహకారం కచ్చితంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, జిల్లా పౌరసరఫరాలాధికారి రాజేశ్వర్, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలేశ్వర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## జె.పి దర్గాను దర్శించుకున్న సి.ఎం సోదరుడు కొండల్‌రెడ్డి

- ఎమ్మెల్యే వీర్లపల్లి, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు
- కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కొండల్‌రెడ్డిని సత్కరించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు

2లో



# నిర్లక్ష్యపు పోస్ట్ మ్యాన్

- వేలకొలది ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ చెత్త కుప్పలో
- నివ్వెర పోయిన గ్రామ ప్రజలు
- ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామన్న తహసీల్దార్





చౌడాపూర్ మేజర్ న్యూస్(జనవరి 20)ః ప్రభుత్వ సంస్థల నుంచి వచ్చే ఆధార్ కార్డు, పాన్ కార్డు, పాస్ పోర్ట్‌లతో పాటు బ్యాంకుల నుంచి వచ్చే ఏటీఎం కార్డులు ఇలా ఏదైనా పోస్టాఫీసుకు వస్తే.. వాటిని జాగ్రత్తగా మనకు తీసుకొచ్చి ఇచ్చే బాధ్యత పోస్ట్ మ్యాన్ ది. అయితే ఓ పోస్ట్ మ్యాన్ మాత్రం తన బాధ్యతను పూర్తిగా విస్మరించాడు. ఫలితంగా లబ్ధిదారులకు రావాల్సిన ఆధార్ కార్డులు, పాన్, ఏటీఎం కార్డులు చెత్తకుప్పలో ప్రత్యక్షమయ్యాయి. ఈ ఘటన.. చౌడపూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. గ్రామ పంచాయతీ చెత్త ట్రాక్టర్ లో వేల సంఖ్యలో ఆధార్, పాన్ కార్డులతో పాటు వందల లెటర్లు కనిపించడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చౌడపూర్ మండల కేంద్రంలో నరసింహులు అనే వ్యక్తి పోస్ట్ మాన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. పోస్టాఫీసుకు వచ్చిన ఆధార్ కార్డు,పాన్ కార్డు,లెటర్లు ఎవరికి ఇవ్వకుండా వచ్చిన వాటన్నింటిని కార్యాలయంలోనే పెట్టుకున్నాడు. అలా ఒకటికాదు రెండు కాదు 2011 నుంచి లబ్ధిదారులకు వచ్చిన ఆధార్ కార్డులు, పాన్ కార్డులు, ఏటీఎంలు, లెటర్లు ఇవ్వకుండా అలాగే పెట్టుకున్నాడు. మిగతా 3లో

సూర్య
ఆదివారం
21 జనవరి 2024

# జె.పి దర్గాను దర్శించుకున్న సి.ఎం సోదరుడు కొండల్‌రెడ్డి



కొత్తూర్, మేజర్‌న్యూస్(జనవరి 20): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డి శనివారం కొత్తూరు మండలం ఇన్ముల్‌నర్వ గ్రామ శివారులోని హజరత్ జహంగీర్ పీర్ దర్గాను దర్శించుకున్నారు. జేపీ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా అభిమానులు చేసిన న్యాజ్ ఫాతిహా కార్యక్రమాలకు ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి మామిడి శ్యాంసుందర్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా న్యాజ్ ఫాతిహాకు సంబంధించిన చాధర్, పూలు, స్వీట్లను డప్పు వాయిద్యాల మధ్య వేడుకగా జహంగీర్ పీర్ దర్గాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పది కాలాలపాటు సుభిక్షంగా ఉండాలని ఆశీర్వదించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కొండల్‌రెడ్డికి స్వాగతం పలికేందుకు మైనార్టీ యువత దర్గకు తరలివచ్చి ప్రార్థనల అనంతరం సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వక్ఫ్ బోర్డు సీఈఓతో పాటు కొత్తూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొంగళ్ల హరినాథ్ రెడ్డి,, జడ్‌పిటిసిలు వెంకటరామిరెడ్డి, తాండ్ర విశాలాశ్రావణ్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, పి. రఘు, మైనార్టీ నేత జమ్రుద్ ఖాన్, ఎంపిటిసి భార్గవ్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎంపీ కబ్జాకోరు..!

**మొదటిపేజీ తరువాయి...** ఎన్నో ఆశలతో చేవెళ్ల ప్రజలు రంజిత్‌రెడ్డిని ఎంపీగా గెలిపిస్తే... ఐదేళ్లలో ఆయన చేవెళ్లకు చేసిందేమీ లేదని కేఎస్ రత్నం ఆరోపించారు. ఎంపీగా ఏనాడు చేవెళ్ల ప్రజల కష్టాలను పార్లమెంట్‌లో ప్రస్తావించలేదన్నారు. తన నియోజకవర్గం పరిధిలోని ప్రధాన రోడ్లన్నీ అధ్వానంగా ఉన్నాయని, ఎంపీగా ఆయన ఏ ఒక్క రోడ్డును వేయించలేక పోయారని అన్నారు. సొంత ఫాంహౌస్‌కు ప్రభుత్వ నిధులతో రోడ్డును వేయించుకున్నారని, ప్రస్తుతం ఈ ఫాంహౌస్ అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిందని ఆరోపించారు. గత ప్రభుత్వంలోని పెద్దలను అడ్డుపెట్టుకుని బ్లాక్‌మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని, నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నాడని రత్నం ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోక పోతే... వచ్చే ఎన్నికల్లో చేవెళ్ల ప్రజలు ఆయనకు తగిన బుద్ధి చెప్పితీరతారని అన్నారు. మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని అసభ్య పదజాలంతో దూషించిన రంజిత్‌రెడ్డి... బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఎంపీ ఎన్నికల సమయంలో చేవెళ్ల ప్రజలకు ఆయన ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్కటి నిలబెట్టుకోలేదన్నారు. మళ్లీ ఏ ముఖం పెట్టుకుని ఓట్ల కోసం వస్తారో చెప్పాలని ప్రశ్నించారు. 2016-17లో మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి చొరవతో మంజూరైన బీజాపూర్-హైదరాబాద్ జాతీయ రహదారిని తానే మంజూరు చేయించినట్లుగా తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారని, కనీసం భూ సేకరణ పనులను కూడా పూర్తి చేయించలేకపోయిన అసమర్ధ ఎంపీ చేవెళ్ల ప్రజలకు పట్టిన పీడ అని రత్నం అన్నారు.



ఫోన్‌లో వాగ్వాదం... పోలీస్‌లకు కొండా ఫిర్యాదు

చేవెళ్ల మాజీ ఎంపీ, తాజా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, గడ్డం రంజిత్‌రెడ్డిలు వాగ్వాదానికి దిగారు. ఒకరినొకరు దుర్భాషలాడుకున్నట్లు కూడా తెలిసింది. తన మనుషులను ఎలా కలుస్తారని కొండాకు ఫోన్ చేసిన రంజిత్‌రెడ్డి ప్రశ్నించారట. నీకు దమ్ము ధైర్యం ఉంటే నా వాళ్ళను తీసుకువెళ్లు అంటూ కొండా సైతం ధీటుగా సమాదానం ఇవ్వడంతో ఇద్దరి మధ్య మాట మాట పెరిగి... ఇప్పుడీ టాపిక్ చేవెళ్లలో హాట్ హాట్‌గా మారింది. ఈ క్రమంలోనే చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డిపై కొండా విశ్వేశ్వర్‌రెడ్డి బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# నాణ్యత లేని లింగాపూర్ గ్రామ పంచాయతీ భవనం

- సర్పంచ్ భర్త, కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలి : బట్టు మధు
- నాణ్యత లోపంపై జిల్లా కలెక్టర్, ఎంపీడీఓ, తహసీల్దార్ కు పిర్యాదు



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 20) :గత ప్రభుత్వం గ్రామ పంచాయతీ భవనాలు సహా ఇతర అభివృాఎద్ధి పనులకు కోట్లాది రూపాయలు కేటాయించగా సర్పంచులు, కాంట్రాక్టర్‌ల కక్కుర్తితో పనులు పక్కాగా జరగ లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలోని లింగాపూర్ గ్రామంలో రూ.10 లక్షల నిధులతో కొత్తగా పంచాయతీ భవనం నిర్మించారని దీంతో పాటు పక్కనే నూతన ఆరోగ్య



కేంద్ర భవనాన్ని మరిన్ని నిధులతో నిర్మించారు కానీ ఈ నిర్మాణంలో మచ్చుకైనా నాణ్యత పాటించలేదని మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు బట్టు మధు జిల్లా కలెక్టర్, మండల అభివృాఎద్ధి అధికారినికి, మండల తహసీల్దార్ కు చేసిన పిర్యాదులో పేర్కొన్నారు. సర్పంచ్ భర్త, కాంట్రాక్టర్ కుమ్మక్కై ఈ భవన నిర్మాణంలో నాణ్యత లేని ఇసుక, సిమెంట్, స్టీల్ వాడారని నాణ్యత ప్రమాణాలు పాటించక పోవటం, ఇంజనీర్ల పర్యవేక్షణ లేకపోవటంతో నిధులు నీళ్లల్లో పోసినట్లు ప్రారంభానికి ముందే పంచాయతీ భవనం పగుళ్లు తేలి కనిపిస్తుందని ఈ పగుళ్లను చూసి స్థానికులు కాంట్రాక్టరు, ఇంజనీరు పనితనానికి ఔర అంటున్నారన్నారు. ఇదిలా ఉంటే ఈ నిర్మాణం చేపట్టిన సర్పంచ్ భర్త బైరి సంజీవ, కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఉన్నతాధికారులకు పిర్యాదు చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దాగిల్ల శంకర్, గ్రామ నాయకులు కోర్పత్తి బాలకృాఎష్ణ, జి.సత్యనారాయణ, డి.శ్రీధర్, కృాఎష్ణలతో పాటు మరికొంత నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో గ్రామీణ క్రీడాకారులకు మంచిరోజులు

– యూత్ కాంగ్రెస్ మాడ్గుల మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 20) : గత పాలకుల ఉదాసీనత మూలంగా ప్రతిభ ఉండి కూడ సరైన గుర్తింపుకు నోచుకోని గ్రామీణ క్రీడాకారులకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో మంచిరోజులొచ్చినట్లు యువజన కాంగ్రెస్ మాడ్గుల మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలు మట్టిలో మాణిక్యాల్లాంటి గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంతో అనేకమంది జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించినట్లు ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలో బావండ్లపల్లి శ్రీకాంత్, బొలమోని ప్రవీణ్, గాదెమోని అంజనేయులుగౌడ్ తదితరుల ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో యూత్ కాంగ్రెస్ ఇర్విన్ గ్రామకమిటి అధ్యక్షులు మామిడి శివ సహకారంతో ప్రథమ విజేతగా నిలిచిన జట్టుకు నగదుబహుమతిని, ద్వితీయ బహుమతిని బాతుక కొండల్, షీల్డ్‌లను ప్రవీణ్, వాలీబాల్ ఇతర సామాగ్రిని బొలమోని శ్రీకాంత్, ఎర్కలి ప్రవీణ్‌లు సమకూర్చారు. గురువారం నిర్వహించిన టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దళపతిగౌడ్ ముఖ్య అతిధిగా హాజరై విజేతగా నిల్చిన జట్లకు బహుమతులను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ టోర్నమెంట్ లో పాల్గొన్న క్రీడాకారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## లేగ దూడలపై గుర్తు తెలియని జంతువు దాడి

★ లేగ మృతి, మరో మూడు లేగ దూడలకు గాయాలు

★మళ్ళీ మొదలైన లేగదూడల హతంపై స్థానికుల ఆందోళన



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 20): నందిగామ మండలం అంతిరెడ్డిగూడకు చెందిన ఓ పాడిరైతు తన పశువుల పాకలో కట్టేసి ఉంచిన లేగ దూడలపై గుర్తు తెలియని జంతువు దాడిచేసిన సంఘటనలో ఒక లేగ మృతిచెందగా మరో లేగదూడలు తీవ్రంగా గాయపడ్డాయి. వివరాల్లోకి వెళితే నందిగామ మండలం అంతిరెడ్డిగూడ గ్రామానికి చెందిన ఎంబడి బాల్ రాజ్ యాదవ్ అనే రైతు తన వ్యవసాయ పొలం వద్ద పశువుల పాకలో లేగ దూడలను రోజులాగే కట్టి వేయగా, శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని జంతువు దాడి లేగలపై చేయడంతో ఒక దూడ మృతి చెందగా మరో మూడు లేగ దూడలు తీవ్రంగా గాయపడ్డాయి. దూడలపై దాడి చేసినవి కుక్కలా, లేక మరేదైనా క్రూర జంతువా అనే అనుమానాలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి. సంబంధితశాఖ అధికారులు తక్షణమే స్పందించి లేగదూడలపై దాడిచేసిన జంతువు ఏదినేది నిర్ధారించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల కాలంలో కొత్తూరు ఉమ్మడి మండలంలో పశువులపై హైనా దాడి చేసిందని, మళ్ళీ ఇదే జంతువు లేగ దూడలపై దాడులకు పాల్పడుతుందా అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా మళ్ళీ మొదలైన లేగదూడల హరింపుపై మండల రైతుల్లో భయాందోళనలు నెలకొన్నాయి.

## చేపలవేటకు వెళ్ళి వ్యక్తి మృతి

★కొత్తూర్ మండలం కుమ్మరిగూడలో చోటుచేసుకున్న ఘటన



కొత్తూర్, మేజర్‌న్యూస్(జనవరి 20): కొత్తూర్ మండలం కుమ్మరిగూడ గ్రామంలో చేపల వేటకు వెళ్ళి ఓ వ్యక్తి దుర్మరణం చెందిన శనివారం వెలుగుచూసింది. కొత్తూర్ ఎస్.ఐ శ్రీనివాసులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తూర్ మండలం కుమ్మరిగూడ గ్రామానికి చెందిన మైలారం ఈశ్వరయ్య ఈనెల 18న రాత్రి 9-30 గంటల సమయంలో అర్ధరాత్రి కుమ్మరిగూడ ఊరి బయట ఉన్న గోధుమకుంట చెరువులోకి చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందినట్లు తెలిపారు. మైలారం ఈశ్వరయ్య మృతదేహం శనివారం ఉదయం చేరువు నీటిపై తేలడంతో గుర్తించిన స్థానికులు కుటుంబీకులకు తెలుపడం జరిగిందని వివరించారు. ఈమేరకు మృతుడి తండ్రి నర్సింహులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం ఈశ్వరయ్య మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్.ఐ శ్రీనివాసులు తెలిపారు.

# ఈనెల 25న జాతీయ ఓటరు దినోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు

**-కూకట్పల్లి జేఎన్టీయూలో జరిగే కార్యక్రమానికి హాజరు కానున్న రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ -గవర్నర్ రానున్న నేపథ్యంలో ముందస్తుగా ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర ఎన్నికల జాయింట్ సి ఈ ఓ సర్ఫరాజ్ అహ్మద్ - జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ జిల్లా కలెక్టర్ గౌతమ్**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జనవరి, 20): జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 25న మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని కూకట్పల్లి జేఎన్టీయూలో జరిగే కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో శనివారం రాష్ట్ర ఎన్నికల సంఘం జాయింట్ సి ఇ ఓ సర్ఫరాజ్ అహ్మద్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ( జి హెచ్ ఎం సి) కమిషనర్ రోనాల్డ్ రోస్, జిల్లా కలెక్టర్ గౌతమ్, అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్న వసతులను పరిశీలించారు. జేఎన్టీయూ కాలేజీ ఆడిటోరియంలో ఈ నెల 25 న, జరిగే గవర్నర్ కార్యక్రమానికి సంబంధించి పూర్తి ఏర్పాట్లను పరిశీలించినారు. ఎలాంటి లోటు పాట్లు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ప్రసంగించే సమయంలో సభావేదికతో పాటు పాల్గొనే వీఐపీలు కోసం, వసతులను పరిశీలించారు. అవసరమైన ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ... ఈనెల 25న, జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా జిల్లాలోని కూకట్పల్లిలోని జేఎన్టీయూలో గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ రానున్నారని తెలిపారు. జిల్లా పరిధిలోని జేఎన్టీయూలో జరిగే కార్యక్రమానికి





గవర్నర్ హాజరు కానున్ననేపథ్యంలో ఇప్పటి నుంచే అవసరమైన అన్ని ఏర్పాట్లుపూర్తి చేయాలని కలెక్టర్ గౌతమ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్య క్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పని చేసి కార్యక్రమాన్ని విజయ వంతం చేయా ల్సిందిగా కలెక్టర్ తెలిపారు. అలాగే ఈ కార్య క్రమానికి వచ్చే వారికి సంబంధించి పార్కింగ్ తదితర వివరాల విషయమై పోలీసులకు అవసరమైన సూచనలను కలెక్టర్ గౌతమ్ తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి జోనల్ కమిషనర్ అభిలాష్ అభినవ్, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ వెంకటేశ్,మల్కాజిగిరి ఆర్డీవో శ్యామ్ ప్రకాశ్, పోలీసు అధికారులు, జేఎన్టీయూ అధి కారులు ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి : ఎంపీడీవో చెన్నారెడ్డి



ధారూర్, మేజర్ న్యూస్ (జనవరి 20)ః నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఎంపీడీవో చెన్నారెడ్డి అధికారులకు సూచించారు. శనివారం ఎంపీడీవో చెన్నారెడ్డి రెడ్డి మండల పరిధిలోని కేరెల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రధాన రోడ్డు కిరువైపులా నాటిన మొక్కలను,క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సిబ్బంది నాటిన మొక్కలకు నీరు పోసేందుకు పాదులను తీస్తున్న పనిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యత అధికారులు కామ ప్రజా ప్రతినిధులదే నని అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో రోడ్డుకు ఇరువైపులా అందంగా ఒక్క ముక్క కూడా చనిపోకుండా గ్రామపంచాయతీ సిబ్బంది సహాయంతో సంరక్షించిన గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి ని అభినందించారు. వీరి వెంబడి ఎంపీఓ షఫీఉల్లాఖాన్, ఈసీ రమేష్, జూనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్,టిఏ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ వికారాబాద్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా జగదీశ్ చారి నియామకం

**★ నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షుడు తరిగోపుల హరీష్**





వికారాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 20)ః వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఏబీవీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా వడ్ల జగదీశ్ చారిని నియమించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విభాగ్ కన్వీనర్ నరేష్ తేజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏబీవీపీ విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తూ మరియు దేశం కోసం కూడా పోరాటం చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి సమస్య ఉన్న ఏబీవీపీ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీగా జగదీష్ ఉపాధ్యక్షులు గోపీచంద్, శివప్రసాద్ సోషల్ మీడియా కన్వీనర్గా సంజీవ్ రెడ్డి,వెంకటేష్ మరియు రాష్ట్రీయ కళామంచ్ వెంకటేష్, ఎస్ ఎఫ్ డి కన్వీనర్గా మంజునాథ్ రెడ్డి, కో కన్వీనర్ గా అరుణ్, ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్గా బి. మురళి ఎస్ ఎఫ్ ఎస్ కో కన్వీనర్ గా ప్రశాంత్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్ల జగదీశ్ చారి మాట్లాడుతూ... ఏబీవీపీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, ఈ పదవికి సహకరించిన జిల్లా అధ్యక్షుల వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఏబీవీపీ కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ హరీష్ రావు, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాయి గణేష్,ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం 22న సెలవు ప్రకటించాలి : సింగిరెడ్డి వెంకట్ రెడ్డి



కీసర,మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈనెల 22న సెలవు ప్రకటించాలని భోగారం ఎంపీటీసీ సింగిరెడ్డి వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. దేశ ప్రజల ఆత్మగౌరవంగా రామ మందిర్ ప్రారంభోత్సవం ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో అంగరంగ వైభవంగా జరుగనున్నాయని తెలియజేశారు. బాబ్రీ మసీదు రామ మందిరం విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ఎన్నోయేండ్ల హిందువుల కళ రామమందిరం పునప్రతిష్ఠ సాకారం కానుందని గుర్తుచేశారు. ఇంతటి మహాకార్యం బారతదేశంలో జరుగుతున్న శుభసందర్భంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా సెలవు ప్రకటించి రామమందిరం ప్రారంభోత్సవంకు మద్దతు ప్రకటించాలని ఎంపీటీసీ వెంకట్ రెడ్డి కోరారు.

## టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా... తోకల మల్కయ్య, రవీందర్ రెడ్డిల ఎన్నిక ఏకగ్రీవం : మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి విజయకుమార్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జనవరి,20): తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే- ఐ జె యు )మేడ్చల్ జిల్లా నుంచి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా... తోకల మల్కయ్య, రవీందర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా ఎన్నికల అధికారి బాలబోయిన విజయకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల ఎన్నికల్లో... మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నుంచి తోకల మల్కయ్య, రవీందర్ రెడ్డిల నామినేషన్లు దాఖలు అయ్యాయి. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా తోకల మల్కయ్య, రవీందర్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఇక మేడ్చల్ జిల్లా నుంచి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన తోకల మల్కయ్య, రవీందర్ రెడ్డి లకు పలువురు పాత్రికేయులు అభినందనలు తెలిపారు.

# నిర్లక్ష్యపు పోస్ట్ మ్యాన్

***మొదటిపేజీ తరువాయి...*** కాగా అవన్నీ చెత్త ట్రాక్టర్ లో ప్రత్యక్షం కావటంతో ఆ పోస్ట్ మాన్ నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చింది. కార్యాలయంలో పేరుకుపోయిన ఏళ్లనాటి ఆధార్, పాన్, ఏటీఎం కార్డులు, లెటర్లన్నింటినీ ఎవరికీ అనుమానం రాకుండా.. గ్రామపంచాయతీ ట్రాక్టర్లో వేయగా.. వాటిని ఆ ట్రాక్టర్ లో తీసుకెళ్తుండగా అటుగా వెళ్తున్న కొంతమంది స్థానికులు.. వాటిని గమనించి షాక్ అయ్యారు. ఆరా తీయటంతో.. పోస్ట్ మాన్ నిర్లక్ష్యం గురించి తెలిసింది. ఇన్ని రోజులు నెల నెలా జీతం తీసుకుంటూ.. విధులు నిర్వర్తించకుండా చేతులు దులుపుకున్నట్టు గుర్తించారు.గంటల తరబడి ఆధార్ సెంటర్లలో నిలుచుని నమోదు చేయించుకుంటే వాటిని ఇవ్వకుండా చెత్తకుప్పలో పడవేయడమేంటని స్థానికులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇన్ని రోజులు అడిగినా రాలేదంటూ మాట దాటేస్తు వచ్చాడని మండిపడుతున్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన పోస్ట్ మాన్ మీద కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను డిమాండ్ చేస్తున్నారు.చుట్టుపక్కల నుండి ప్రజలు వచ్చి తమ ఆధార్ కార్డు ఇతరేతర పత్రాలను గుర్తించి ఎవరివి వారు తీసుకువెళ్తున్నారు.మిగిలిన ఆధార్ కార్డులు తహసిల్దార్ కార్యాలయంలో భద్రపరిచారు.

అధికారులకు పిర్యాదు చేస్తాం..తహసిల్దార్ ప్రభూలు

ప్రజలకు అందించాల్సిన ఆదార్ కార్డ్ ఇతర పత్రాలను చెత్త కుప్పలో వేసిన నిర్లక్ష్యపు పోస్ట్ మ్యాన్ నర్సింలు పై ఉన్నత అధికారులకు పిర్యాదు చేస్తానని చౌడపూర్ తహసిల్దార్ ప్రభూలు అన్నారు.చెత్త కుప్పల నుండి ప్రజలు కొన్ని వారికి సంబంధించినవి తీసుకుపోగా మిగిలిన ఆధార్ కార్డులు తహసిల్దార్ కార్యాలయం నుండి పంచాయతీ కార్యదర్శుల ద్వారా అందిస్తామని చెప్పారు.

## మేడ్చల్ ఎస్సై నర్సింహా గౌడ్‌కు సేవా పథకం

**– సీపీ అవినాష్ మహంతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఎస్సై**



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 20) :విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన పోలీసు అధికారులకు ప్రభుత్వం ప్రత్యేక సేవా పతకాలను ప్రతి సంవత్సరం ప్రకటిస్తుంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించే గ్యాలంటరీ అవార్డుల మాదిరిగా అత్యుత్తమ సేవలందించే పోలీస్ అధికారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం గత కొన్నేళ్లుగా ఈ అవార్డులను అందిస్తుంది. ఈ అవార్డుల్లో భాగంగా మేడ్చల్ పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న ముచపోతుల నర్సింహా గౌడ్ సైబరాబాద్ పోలీస్ కమీషనర్ అవినాష్ మహంతి చేతుల మీదుగా శనివారం కమిషనర్ కార్యాలయంలో అందుకున్నారు.

## ఉత్తమ సేంద్రీయ రైతు అవార్డు అందుకున్న కిష్టాపూర్ వాసి

**ఏరువాక ఫౌండేషన్ వార్షిక అవార్డులో ఎంపిక**




పరిగి మేజర్ న్యూస్ (జనవరి 20)ః ఏరువాక ఫౌండేషన్ వార్షిక అవార్డుల్లో ప్రాచీన సేంద్రీయ వ్యవసాయ విధానాలు, పంచగవ్య ఉత్పత్తుల పై విశేష కృషి చేసిన శివరామకృష్ణ ను తను ప్రారంభించిన సంస్థ దీర్ఘాఆయుష్ సేవలను అభినందిస్తూ ఉత్తమ సేంద్రీయ రైతు గా గుర్తిస్తూ , కిసాన్ మహోస్సవం ఏరువాక వార్షిక అవార్డుల్లో భాగంగా తెలంగాణ రాష్ట్రం వికారాబాద్ జిల్లా దోమ మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు కమ్మరి బ్రహ్మయ్య కుమారుడు శివ రామ కృష్ణ ఉత్తమ అవార్డు అందుకున్నారు. శనివారం హైదరాబాద్ లోనీ మల్లారెడ్డి కాలేజీ లో జరిగిన వార్షిక ఆవార్డు కార్యక్రమంలో ఉత్తమ అవార్డు అందుకున్నట్లు పేర్కొన్నారు.

# విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కార్యక్రమం



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 20): పర్యావరణ సంస్థ, ఆయిస్టర్ స్వచ్ఛంధ సంస్థలు సంయుక్తంగా శుక్రవారం కందుకూరు మండలంలోని ముచ్చర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయిస్టర్ స్వచ్ఛంద సంస్థ తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయం ఆయిస్టర్ యూనిట్ కోశాధికారిణి పద్మిని, కోఆర్డినేటర్ రిషిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ... విద్యార్థులకు భవిష్యత్తులో 10వ తరగతి అనేది తమ జీవితంలో ఉన్నత స్థాయిలో ఉంచడానికి ద్రోహదపడుతుందని, అనంతరం కేరియర్ గైడెన్స్ లో భాగంగా విద్యార్థులు 10 వ తరగతి తరువాత ఎంచుకునే గ్రూప్ ఆలోచించి తీసుకోవాలని అన్నారు. ఇంటర్ అంటే లైఫ్ కి ఎంటర్ వంటిదని సూచించారు. అనంతరం విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ పై అవగాహన కల్పించే పుస్తకాలను అందించారు.ఈ కార్యక్రమంలో ముచ్చర్ల ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... సీజీఆర్ ఆయిస్టర్ సంస్థలు నిర్వహించిన కార్యక్రమాన్ని అభినందిస్తూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆయిస్టర్ సంస్థ సభ్యులు రిశిక, భువన, అనన్య, ఐశ్వర్య, ఆకాష్, సుమిత్, గోపీచంద్, గణేష్, రాజు, పాఠశాల ఉపాధ్యాయ బృందం,సీజీఆర్ సంస్థ ప్రతినిధి, బాల చైతన్య కేంద్రాల నిర్వాహకులు రజనికాంత్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 29న ఎస్ యమ్ సి ఎలక్షన్



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 20): మణికొండ మున్సిపల్‌లోని స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటి ఎలక్షన్ ఈ నెల 29 ఉన్నందున మణికొండ మున్సిపల్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి శనివారం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ ఎమ్ సి ఎలక్షన్ ఈ నెల 29వ తేదిన ఉన్నందున ప్రతి ఒక్కరు తప్పకుండా హాజరై ఎస్ ఎమ్‌సిని ఎన్నుకొవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వసంత చౌహాన్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# గండిపేట్ మండలంలో అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ స్థలాలు

- గతంలో కూల్చివేసినా తిరిగి నిర్మాణాలు చేపడుతున్న వైనం - ప్రభుత్వ స్థలాలను సంరక్షించాలని కోరిన కాంగ్రెస్ పార్టీ నార్సింగి మున్సిపల్ నాయకులు జల్లి వెంకటేష్ ముదిరాజ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 20) : గండిపేట్ మండల పరిధిలో కోట్లల్లో పలికే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమవుతున్నాయి. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో కోట్ల రూపాయల భూములను కబ్జాకోరులు కబ్జాలు చేస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ నాయకులు జల్లి వెంకటేష్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 205 లో గతంలో ప్రభుత్వ స్థలంలో కొందరు రాజకీయ నాయకులు కబ్జా చేసి రూములను నిర్మించారు. ఈ విషయం అప్పట్లో చాలా వార్త ప్రతికల్లో ప్రచురితం కావడంతో రెవెన్యూ అధికారులు కూల్చివేసినట్లు గుర్తు చేశారు. తాజాగా అదే ప్రభుత్వ భూమిలో చదును చేసి ప్రహారీగోడను నిర్మించారని తెలిపారు. ఇంత జరుగుతున్నా అధికారులు చూసి చూడనట్లుగా ఉండటంతో కబ్జా కోరులు రెచ్చిపోతున్నారని అన్నారు. అధికారులు స్పందించకపోతే కబ్జారాయుళ్లు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కోట్ల భూములను కబ్జా చేయడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. ప్రధానంగా ఈ స్థలం కబ్జాల వెనుక నార్సింగి మున్సిపల్ కౌన్సిలర్ల హస్తం ఉందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోట్ల రూపాయల భూములను కాపాడాలని కోరారు.



## ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 20) :చేవెళ్ల మండలంలోని కందవాడ గ్రామంలో శనివారం వైఆర్‌జీ కేర్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వైఆర్‌జికేర్ జోనల్ సూపర్‌వైజర్ రాములు మాట్లాడుతూ....సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు హెచ్ఐవీ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎయిడ్స్ సోకిన వారి పట్ల వివక్షత చూపరాదన్నారు. హెచ్ఐవీ, టీబీ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈకార్యక్రమంలో వర్కర్ అనంతలక్ష్మి, గ్రామస్థులు ఉన్నారు.

## నాలుగో సారి బిజెపి రథసారథిగా ఎన్నికైన బొక్క నరసింహారెడ్డికి అభినందనలు

### ఎం ఎం సి భారతీయ జనతా పార్టీ నాయకులు

బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 20); రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ రథసారథి గా నాలుగోసారి ఎన్నికైన బొక్క నరసింహారెడ్డి నివాసానికి వెళ్లి మీర్పేట్ బిజెపి నాయకులు అభినందనలు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్ పేట్ భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ తో పాటు కార్పొరేటర్లు కలిసి శనివారం నాడు జిల్లా అధ్యక్షుడిగా నాలుగో సారి ఎన్నికైన బొక్క నరసింహారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు పసునూరి బిక్షపతి చారి, ఏ బీమ్ రాజ్, కీసర జమున కృష్ణ రెడ్డి, కోదారు సోమేశ్వర్, పద్మ నరసింహ యాదవ్, సత్తయ్య, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొక్క నరసింహారెడ్డి మాట్లాడుతూ... జిల్లా అధ్యక్షులు తనమీద అభిమానంతో తనకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి వారి మన్ననలను పొందుతానని అన్నారు.



## మీర్ పేట్ ఇన్స్పెక్టర్గా కాశీ విశ్వనాథ్




బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 20); మీర్ పేట్ పోలీస్ స్టేషన్ సిఐగా కాశీ విశ్వనాథ్ శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో రంగారెడ్డి జిల్లా మంచాల పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న కిరణ్ కుమార్ ని సైబర్ క్రైమ్ కి బదిలీ చేశారు. ఈ సందర్భంగా కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ.... గతంలో ఇక్కడ పనిచేసిన అధికారుల లాగే తాను కూడా పనిచేసే ప్రజల మన్ననలు పొందు తానని శాంతి భద్రతల విషయంలో తన వంతు కృషి చేస్తానని కాశీ విశ్వనాథ్ అన్నారు.

## అయోధ్య రాముల వారి విగ్రహ ప్రతిష్టాపన నేపథ్యంలో బీజేఎంసీలో ర్యాలీ చేపట్టిన కిరణ్‌కుమార్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 20) : అయోధ్య శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని నిర్వహించనున్న నేపథ్యంలో రాముల వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని సామాజిక కార్యకర్త కిరణ్‌కుమార్ అన్నారు. ఈ నెల 22 వ తేదిన అయోధ్య క్షేత్రంలో జరగబోయే శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని శ్రీ రామభక్తులు, సామాజిక కార్యకర్త కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ గంధంగూడ పరిసర ప్రాంతాల నుంచి పోలీసు అకాడమీ వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో రాముల వారి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయం చేశారు. ఈ కార్యక్రమంలో తలారి ప్రేమ్‌కుమార్, డి.అరుణ్‌కుమార్, మురళి యాదవ్, రాజశేఖర్, రామ్‌చరణ్, నరేష్, శ్రీకాంత్‌చారి, అరుణ్ కుమార్, బీజేపీపీ నాయకులు పీఎస్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 20) : అయోధ్యలో ఈ నెల 22 వ తేదిన జరగబోయే శ్రీసీతారాముల ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని బృందావన్ కాలనీలో ఇంటింటికి తిరిగి రాముల వారి జెండాలను పంపిణీ చేస్తున్న శ్రీకాంత్‌చారి, అరుణ్‌కుమార్‌లు

వారం రోజుల్లో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రిలో బయటి రోగులకు సేవలు

# అందించేలా చర్యలు చేపట్టాలి

▶▶ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వెల్లడి

▶▶ వికారాబాద్‌లో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కలెక్టర్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి20):నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వాసుపత్రిలో బయటి రోగులకు సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని వైద్యాధికారులకు జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి సూచించారు.శనివారం ఆయన వికారాబాద్ లో నూతనంగా నిర్మాణం చేపడుతున్న ప్రభుత్వ ఆసుపత్రిని క్షేత్రస్థాయిలో సందర్శించి కాంట్రాక్టర్, అధికారులతో పనులపై ఆరా తీశారు. వారం రోజుల్లోగా బయటి రోగులకు సేవలు అందించే దిశగా ఏర్పాట్లను సమకూర్చుకోవాలని సూచించారు. ముందుగా గ్రౌండ్ ఫ్లోర్ లో రోగులకు సేవలు అందించేందుకు సదుపాయాల సమకూరుస్తూనే , మిగతా పనులను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. త్రాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ పనులను వెంటనే పూర్తి చేసి ఆసుపత్రిలో రోగులకు సేవలు అందించే విధంగా అందుబాటులోకి తీసుకురావాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ మండల తహసిల్దార్ లక్ష్మీనారాయణ, వైద్య సిబ్బంది ఉన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

- డబుల్ ఓట్లు ఉంటే వారి ఇళ్లకు వెళ్లి వారి ఆమోదంతో తొలగించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ



వికారాబాద్,మేజర్‌న్యూస్(జనవరి20):ఓటరు జాబితాలో డబల్ ఓట్లు ఉన్న వారి ఇంటికి బి ఎల్ ఓ లు వెళ్లి ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి వారి ఆమోదంతోనే ఓటరు జాబితాలో పేర్లు తొలగించాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ బూత్ స్థాయి అధికారులకు ఆదేశించారు.శనివారం ఆయన స్పెషల్ క్యాంపైన్ డే సందర్భంగా వికారాబాద్ నియోజకవర్గంలోని పులమద్ది 107, 108 పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా బూత్ లెవెల్ అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది చొరవ చూపాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, మార్పులు- చేర్పులకు వీలుగా పోలింగ్ బూత్ ల పరిధిలో ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని పలు పోలింగ్ బూత్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పోలింగ్ కేంద్రంలో బి.ఎల్.ఓ.ల వద్ద ఓటరు జాబితా, అవసరం మేర ఫారం-6,7,8 అందుబాటులో ఉన్నాయా అని పరిశీలించారు.కొత్తగా ఓటరు నమోదుకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, పేరు మార్పు చేర్పుల పై మార్పులు కోరుతూ ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారు, వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేస్తున్నారా అనే వివరాలు బి.ఎల్. ఒ లను అడిగి తెలుసుకున్నారు. ఆదివారం కూడా ప్రత్యేక శిబిరాలు అన్ని పోలింగ్ బూతులలో కొనసాగుతాయని, ఓటర్లు ముసాయిదా ఓటరు జాబితాలో తమ పేరు ఉన్నది, లేనిది పరిశీలించుకోవాలన్నారు. లేనివారు వెంటనే ఫారం-6 ద్వారా ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 18 సం. నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవడంలో అవగాహన కలిగించాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ తాసిల్దార్, బి ఎల్ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# కోటి రూపాయలతో పరిగి ఆసుపత్రి అభివృద్ధికి ప్రణాళిక

▶▶ వంద పడకల ఆసుపత్రిగా మార్చేందుకు కృషి ▶▶ మెడికల్ కాలేజ్ రూరల్ సెంటర్ ఏర్పాటుకు కృషి ▶▶ ప్రభుత్వ వైద్యంపై ప్రజలకు నమ్మకం కలిగేలా పని చేయాలి ▶▶ పరిగి ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం లో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాంమ్మోహా న్ రెడ్డి





పరిగి మేజర్ న్యూస్ (జనవరి 20): పరిగి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించి కోటి రూపాయల నిధులతో అభివృద్ధి చేస్తానని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాంమ్మో హన్ రెడ్డి అన్నారు. శనివారం పరిగి ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వైద్యులు ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని వారికి కావాల్సిన వైద్యాన్ని ఇదే హాస్పటల్లో అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆస్పత్రికి కావాల్సిన పరికరాలను సమకూర్చేందుకు కృషి చేస్తానన్నారు. ఆసుపత్రి సుమారుపాలతో ఎమ్మెల్యే నిధులను అభివృద్ధికి కృషి చేస్తారని తెలియజేశారు. ఆస్పత్రి ప్రాంగణంలో ప్రహరీ గోడను, ముతనంగా నిర్మిస్తున్న భవనం వెంటనే మృతి చేయాలని కాంట్రాక్టను ఆదేశించారు. వికారాబాద్ లో ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజ్ ద్వారా రూరల్ ఏరియాలో ఏర్పాటుకు ప్రభుత్వం కోరుతానని పేర్కొన్నారు. రూరల్ సెంటర్ ఏర్పాటు అయినట్లయితే మెడికల్ కళాశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులు ఫ్యాకల్టీ వైద్యులు రూరల్ సెంటర్లో పనిచేసే అవకాశం ఉంటుందన్నారు. తద్వారా వైద్య సేవలు మరింత విస్తరించే విధంగా ఉంటాయన్నారు. వైద్యులకు సమస్యలున్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. డిప్యూటేషన్ పై ఎవరైనా వెళ్ళినట్లయితే వెంటనే తిరిగి రావాలని ఆదేశించారు. పరిగి నియోజకవర్గం ప్రణాళిక రూపొందించుకున్నట్లు తెలిపారు ముఖ్యంగా విద్యావిద్యంపై ఎక్కువ దృష్టి పెట్టినట్టు ఆయన సూచించారు. 30 పడకల ఉన్న పరిగి ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వాన్ని కోరి తే ఆసుపత్రి గా మార్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఓ ప్రదీప్ కుమార్ సూపరింటెండెంట్ రాజశేఖర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, డి సి సి కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, సిద్ధాంతి పార్థ సారథి , మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ పవర్ నాయకులు దండు అశోక్, గనేమొని శ్రీనివాస్, అక్బర్, ఆంజనేయులు, ఎజాజ్, రవి నాయక్, నాగవర్ధన్, ఎర్రగడ్డ పల్లి జగన్, వైద్యులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేను సన్మానించిన డాక్టర్లు.... పరిగి ఆసుపత్రి వైద్య సిబ్బంది డిసిహెచ్ఓ ప్రదీప్ కుమార్, సూపరింటెండెంట్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాంమ్మోహన్ రెడ్డిని ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం ఎమ్మెల్యే హోదాలో ఆసుపత్రికి రావడంతో శనివారం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- తాండూర్‌లో విద్యార్థినులకు 'ఆల్ ఇన్ వన్' గైడ్‌లు పంపిణీ చేసిన ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ

- కొడంగల్‌లో ఎంపీని సన్మానించిన ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బీ.గుల్షన్



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 20): విద్యార్థులు ఇష్టంతో చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఎంఐఎం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ పిలుపునిచ్చారు. శనివారం కొడంగల్ మీదుగా తాండూర్‌కు వెళ్తున్న ఎంపీని ఎంఐఎం కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్బీ.గుల్షన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చౌరస్తాలో కార్యకర్తలు, నాయకులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం తాండూర్‌లోని సమద్ ఫంక్షన్ హాలులో జిల్లా పరిషత్ ఉర్దూ మీడియం ఉన్నత పాఠశాలలకు చెందిన పదో తరగతి విద్యార్థినులకు హైదరాబాద్‌లోని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియోద్దీన్, కొడంగల్, తాండూర్ నియోజకవర్గ ఎంఐఎం పార్టీ అధ్యక్షులు ఎస్బీ.గుల్షన్, అబ్దుల్ హాదిలతో కలిసి ఆల్ ఇన్ వన్ గైడ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ ఉర్దూ మీడియం విద్యార్థులు పదో తరగతి వరకే చదువుతున్నారని, అలా కాకుండా ఇంటర్, డిగ్రీతో పాటు ఉన్నత చదువులు చదవాలని సూచించారు. సమాజంలో పోటీ తత్వం పెరిగిందని, విద్యార్థులు పట్టుదలతో చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 20): కొడంగల్ మున్సిపల్ పరిధిలోని గుండ్లకుంట గ్రామంలో ఛత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు శనివారం భూమి పూజ నిర్వహించారు. కొడంగల్ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తరలించే వారిపై చర్యలు తీసుకోవాలి

- ప్రభుత్వ భూములు కాపాడాలి
- శాసన సభ్యులురాలు సబితాఇంద్రారెడ్డి
- ఫెండింగ్ బిల్లులు చెలించాలని సర్పంచ్‌లు వినతి
- మండల సర్వసభ్య సమావేశంలో వెల్లడి




కందుకూరు, మేజర్‌న్యూస్ (జనవరి 20): ప్రభుత్వ భూములలో అక్రమంగా మట్టిని తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అధికారులకు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మంద జ్యోతిపాండు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం వాడివేడిగా సాగింది. సమావేశంలో అక్రమ మట్టి తరలిస్తున్న మట్టి మాఫీయాపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేమూరు, జబ్బార్‌గూడ, పలు గ్రామాలలో అసైన్డ్ భూములలో మట్టిని పెద్దగోతుల తీసి రాత్రి వేళలలో మట్టిని తరలిస్తున్నారని వారిపై రెవెన్యూ , పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. అక్రమంగా మట్టి తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేశామని వాహనాలను సైతం సీజ్ చేయాలని కోరారు.మండలంలోని పలు గ్రామాలలో బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని వైన్స్‌లు నాలుగు ఉంటే బెల్ట్ 4 వందలు ఉన్నాయన్నారు.ఈత, తాటి వనాలు పెంచడానికి గ్రామాలలో చర్యలు తీసకోవాలని ఎమ్మెల్యే సూచించారు. పాడి పశువులకు గడ్డి కోసే యంత్రాలకు విద్యుత్ మీటర్లు తీసుకోవాలని విద్యుత్ ఏఈ రమేష్ గౌడ్ సభలో తెలిపారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధిపై సమీక్ష చేయాలని సబితారెడ్డి అధికారులకు సూచించారు. గ్రామాలలో తమ సొంత డబ్బులతో అభివృద్ధి పనులు చేపట్టామని, పర్పంచ్ పదవి కాలం ముగుస్తున్నందు ఫెడింగ్ బిల్లు చెలించే విధంగా కృషి చేయాలని సర్పంచ్‌లు సభలో కోరారు. ఆయిల్ ఫాం సాగు చేయాలనే రైతులకు ప్రభుత్వం 90 శాతం సబ్సిడి అందిస్తున్నారని, రైతులు సద్వినియోగం చేసుకోలన్నారు. గూడూరులో రేషన్ డీలర్ నియమించాలని కోరారు. మండలంలో ఆధార్ సెంటర్ లేక ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారని త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు. రేషన్ డీలర్లు గ్రామాలలో రాజకీయాలు



చేస్తున్నారని, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని సభ్యులు సభ దృష్టికి తీసుకవచ్చారు. మేడిపల్లి పోలీస్టేష్ పరిధిలోని గ్రామాలను కందుకూరు పోలీస్టేషన్ పరిధిలో తేవాలని ఆయా గ్రామ ప్రతినిధులు కోరారు.ఫెండింగ్ బిల్లులు గ్రామ పంచాయతీలకు వచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సర్పంచ్‌లు ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, సిగింల్ విండో చైర్మన్ చంద్రశేఖర్,వైస్ చైర్మన్ విజేందర్‌రెడ్డి, ఏడిలు ఏవిఎన్ రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, ఎంపీడీవో వెంట్రాములు, తాహసీల్దార్ కె.గోపాల్, ఎంపీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, ఇందిర దేవేందర్, రాజమ్మ, పద్మ పాండు, ఎల్లారెడ్డి, యాదయ్య, రాములు, సర్పంచ్‌లు మాలారెడ్డి, ప్రభాకర్, శ్రావణి, జ్యోతి చంద్రశేఖర్, శ్రీదేవి శేఖర్‌రెడ్డి, బాలమణి అశోక్, కళమ్మరాజు, శ్రీలత శ్రీహరి, విజయ, సరళమ్మ, గీతేశ్వరి, గోపాల్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, గోవర్ధన్, శ్రీనివాస్, సదాలక్ష్మీ, సాయిలు, రాము, వసంత,అనిత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు తరగతి పనులు ప్రారంభించిన కౌన్సిలర్ జీ.శివారెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 20) : నార్సింగి మున్సిపాలిటీలోని ఐదవ వార్డులో పాఠశాలల అభివృద్ధికి చొరవ చూపడం జరుగుతుందని కౌన్సిలర్ జీ.శివారెడ్డి తెలిపారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని కోకాపేట్ ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతుల కోసం రౌండ్ టేబుల్ ఇండియా ఫ్రాంక్లిన్ టెంపుల్‌ట్రన్ సహకారంతో రూ. 20 లక్షలతో నిర్మించనున్న రెండు తరగతి గదుల కోసం భూమి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి ముందుకు వచ్చిన వారిని అభినందించారు. సమాజ శ్రేయస్సుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయుక్తమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాములు, మాధవరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు నాగేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గృహిణి అదృశ్యం



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 20) : ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలానికి చెందిన శ్రీనివాస్, పద్మలు భార్యభర్తలు. కాగా బతుకుదెరువు కోసం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల గ్రామంలో నివసిస్తున్నారు. ఈ తరుణంలో ఈ నెల 16 వ తేదీన ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లింది. దీంతో విషయం గ్రహించిన కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో వాకబు చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు పద్మ ఆచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యా వ్యవస్థలో సమస్యల పరిష్కారానికై టీఎస్ యుటిఎఫ్ కృషి : ఎంఈఓ మనోహర్



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 20): ప్రభుత్వ పాఠశాలలో విద్యా వ్యవస్థ లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం టీఎస్ యుటిఎఫ్ నిరంతరం పోరాటం చేస్తుందని ఎంఈఓ మనోహర్ అన్నారు. శనివారం మండల పరిధిలో టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎడ్ల కల్లెష్ ఆధ్వర్యంలో మండల మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కందుకూరు మండలం విద్యాధికారి మనోహర్... పాల్గొని మాట్లాడుతూ... విద్యా వ్యవస్థ బాగు కోసం టీఎస్ యుటిఎఫ్ ప్రభుత్వ పాత్ర వహిస్తుందని విద్యా వ్యవస్థలో ఉన్న సమస్యలు తీర్చడం కోసం లేక పోరాటం చేస్తుందని, బడుగు బలహీన వర్గాల పిల్లల బాగు కోసం ప్రతి ఉపాధ్యాయుడు పాటుపడాలని కోరారు. ఎంఈఓ మనోహర్ చేతుల మీదుగా టీఎస్ యుటిఎఫ్ 2024 సంవత్సరం నూతన క్యాలెండరు ,స్టిక్కర్ క్యాలండర్ ఆవిష్కరించారు. యూటీఎఫ్ జిల్లా కోశాధికారి డాక్టర్ జగన్నాథ్ మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి సిపిఎస్ ను రద్దు చేయాలని, ఓ పి ఎస్ పెన్షన్ స్కీములు తీసుకురావాలని వెంటనే బదిలీలను ప్రమోషన్లను చేపట్టాలని డిమాండ్ చేశారు. సభా కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి జే. బుగ్గ రాములు, ఉపాధ్యక్షులు ఎల్ జగన్, జి. విజయలక్ష్మి, కార్యదర్శులు ఈశ్వర్ ,కుమార్ ,నజీర్, కృష్ణయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

★ వినియోగదారులు సహకరించాలి ★ మండల విద్యుత్ ఏఈ సత్యనారాయణ



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 20) : మంచాల, జాపాల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ ఏఈ సత్యనారాయణ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతు పనులు చేయనుండడంతో మంచాల విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని మంచాల, చిత్తాపూర్, తాళ్లపల్లి గూడ, తిప్పాయిగూడ, లింగంపల్లి, నోముల, జాపాల సబ్‌స్టేషన్ పరిధిలోని జాపాల, రంగాపూర్, అస్మత్‌పూర్,చాంద్‌ఖాన్‌గూడ గ్రామలతో పాటు జైనమ్మగూడ, మల్లిఖార్జున గూడ రెవెన్యూ పరిధిలోని వ్యవసాయ మోటర్లకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, ఇందుకు వినియోగదారులు సహకరించాలన్నారు.

# డంప్ యార్డు తరలింపులో సఫలీకృతమైన కార్పొరేటర్ షాపురం శ్రీనాథ్‌రెడ్డి

- ప్రజలు వినియోగించుకునేలా తీర్చిదిద్దుతానని తెలుపుతున్నకార్పొరేటర్





గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 20) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఐదవ వార్డులో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని కార్పొరేటర్ షాపురం శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. గతంలో స్థానికంగా డంప్ యార్డు ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడటంతో కార్పొరేటర్‌చొరవ చూపి డంప్ యార్డును ఇక్కడి నుంచి తొలగించేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా డంప్ యార్డు ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. రాత్రింబవళ్లు అధికారులతో చర్చించి ఈ యార్డును ఎలాగైనా ఇక్కడి నుంచి తొలగించాలని శ్రమించినట్లు తెలిపారు. చివరికి యార్డును తరలించడంలో సఫలీకృతమయ్యామన్నారు. డంప్ యార్డు తరలించిన తర్వాత ఆ ప్రాంతంలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేస్తానని అన్నారు. స్థానికులతో కలిసి డంప్ యార్డు స్థలంలో మొక్కలు పెంచి ఆ స్థలాన్ని స్థానికులు వినియోగించుకునేలా తీర్చుదిద్దుతామని వెల్లడించారు.

## నూతన సీఐగా పదవి బాధ్యతలు చేపట్టిన పి ఆంజనేయులు



ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ (జనవరి 20): ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ నూతన సిఐగా పి ఆంజనేయులు శనివారం అధికారికంగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రత చర్యలు కాపాడడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు.

# రానున్న పార్లమెంటు ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం - రెండు లక్షల రుణమాఫీ ఏమైంది..? - రైతులు యూరియా కోసం లైన్లో నిలబడి నిలబడాల్సి వస్తుందేమో - అసత్య ప్రచారాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది - చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి**



పూడూరు మేజర్ న్యూస్ (జనవరి 20)ః అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు మాటలను చెప్పి అధికారంలోకి వచ్చిందని చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తో కలిసి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే డిసెంబర్ 9 నా రెండు లక్షల రుణమాఫీ,15 వేల రైతుబంధు ఏమైంది అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆచరణలకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. బిఆర్ఎస్ ప్రభుత్వం కరోనా సమయంలో ఎన్ని కష్టాలు వచ్చినా ఒక్క సంక్షేమం కూడా ఆపలేదని గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రాగానే కరెంటు కోతలు మొదలుపెట్టిందని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలు సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న పారాలు ఎక్కడపడితే అక్కడ రోడ్ల పైన దర్శనమిస్తున్నాయని సూచించారు. ఇది ప్రజా పాలనకు నిదర్శనం అని ఆయన ఎద్దేవా చేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం సంపద సృష్టిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని మాటలతో ప్రజలను మోసం చేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని అప్ప జంక్షన్ నుండి మన్నెగూడ వరకు ఫోర్ వే జోగులాంబను తిరిగి చార్మినార్ జోన్ లో కలిపింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మార్పు కావాలని కోరుకున్న ప్రజలే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పై విరుచుకుపడుతున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సైనికుల్లాగా పనిచేసి బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ... రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే రైతన్నలు మళ్లీ యూరియా కోసం లైన్లో నిలబడాల్సిన వస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా ఎన్నో అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని అన్నారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలు సాగ వద్దంటే బిఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, ఎంపీపీ మల్లేశం, జడ్పిటిసి మేఘమాల గుప్తా, మాజీ ఏఎంసీ చైర్మన్ హజారుద్దీన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ డైరెక్టర్ నరసింహారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు రైస్ ఖాన్, సర్పంచుల సంఘ అధ్యక్షులు అనంతరెడ్డి, సర్పంచులు బుచ్చన్న గోపాల్, వినోద్ గౌడ్, సీనియర్ నాయకులు అజీముద్దీన్, శ్రీనివాస్ గుప్తా, వెంకటయ్య, లక్కం సత్యనారాయణ, కో-ఆప్షన్ సభ్యులు ఆయుబ్ ఖాన్, సీతారాం రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు భాస్కర్ రెడ్డి, రాంగోపాల్, ప్రవీణ్, జాజుల నరసింహ, హరికృష్ణ రెడ్డి, వివిధ గ్రామాల ఎంపిటిసిలు సర్పంచులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న సెల్ ఫోన్ 'సీఈఐఆర్' యాప్ ద్వారా అందజేత



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 20): పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సీఈఐఆర్ యాప్ ద్వారా గుర్తించి బాధితుడికి అందించినట్లు కొడంగల్ ఎస్సై భరత్‌రెడ్డి తెలిపారు. కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన కురువ నరేశ్ గత ఐదు నెలల క్రితం గ్రామంలో జరిగిన ఓ వివాహాది కార్యక్రమంలో పాల్గొనగా గుర్తు తెలియని వ్యక్తులు తన సెల్‌ఫోన్‌ను అపహరించారు. దీంతో సెల్ ఫోన్ పోగొట్టుకుపోయిందని బాధితుడు కొడంగల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు సీఐఐఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటి రిజిస్టర్) యాప్ ద్వారా సెల్‌ఫోన్ వివరాలు నమోదు చేసి బ్లాక్ చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేయడంతో హెడ్ కానిస్టేబుల్ శివరాములుగౌడ్ యాప్ ద్వారా సెల్ ఫోన్ వివరాలను గుర్తించి కర్నాటక రాష్ట్రం ముధేల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పాకాల గ్రామంలో ఉందని తెలిసింది. ఎస్సై భరత్‌రెడ్డి ఆదేశానుసారం అట్టి ఫోన్‌ను స్వాధీనపర్చుకొని శనివారం బాధితుడు కురువ నరేశ్‌ను పిలిపించి కొడంగల్ పోలీస్‌స్టేషన్‌లో అందించారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 20): కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. శనివారం హైదరాబాద్‌లోని అప్ప జంక్షన్ సమీపంలో గల మృగవని రిసార్ట్‌లో జరిగిన జన్మదిన వేడుకల్లో చేవేళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, జడ్పీటీసీ మహిపాల్, ఎంపీపీ విజయ్‌కుమార్, కొడంగల్ మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ మధుసూదన్‌యాదవ్, బీఆర్ఎస్ నియోజకవర్గ వర్కింగ్ ప్రసిడెంట్ మడిగే శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు నరేశ్‌గౌడ్, మైనారిటీ తాలూకా అధ్యక్షుడు ఎండీ.జావీద్, ఎండీ.వాజీద్, మాజీ వైస్ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, సర్పంచ్ చాంద్‌పాష, విష్ణువర్ధన్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, శ్రావణ్‌గౌడ్, బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు మోహన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, భీములు, అరుణ్‌కుమార్, రవికుమార్, రాజశేఖర్, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యేతో కేక్ కట్ చేయించి పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో రైతులకు అవగాహన కల్పించిన ఏపీజీవీబీ మేనేజర్ మనోజ్



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 20)ః కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ మనోజ్ తెలిపారు. వికసిత్ భారత్ సంకల్పయాత్ర భాగంగా చెల్లపూర్ దేవర్ పస్లాబాద్ గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం రైతులకు ఎరువులు మరియు బ్యాంకులో రుణాలను ఇవ్వడం జరుగుతుంది కావున రైతులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సతీష్ ముదిరాజ్, తాలూకా కన్వీనర్ కొండ్రు నర్సింలు, పంచాయతి సెక్రటరీ వెంకటేష్, సూర్య రిపోర్టర్ శ్యామ్ సుందర్, అంగన్వాడి సెంటర్ 2 అంబికా, గొల్ల మాణిక్యప్ప, పవన్, విరేష్ ,సుంకరి సిద్ధప్ప, రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవాహలు చేసుకోవడం ద్వారా అనేక అనర్థాలు తలెత్తుతాయి

★ కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవికిషన్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 20)ఃబాల్య వివాహాలు చేసుకోవడం ద్వారా అనేక అనర్థాలకు గురవుతారని కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్ అన్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో ముందస్తుగా జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..బాల్య వివాహాలు చేసుకున్న కారణంగా బాలికలు చిన్న వయసులో గర్భం దాల్చడంతో తల్లిబిడ్డలకు ప్రమాదం ఏర్పడుతుందని, పిల్లలు తక్కువ బరువుతో పుట్టడం, పౌష్టికాహారం లోపం, రక్తహీనత వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతయాన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## వికారాబాద్‌లో విద్యార్థులతో భారీ రామహారం( మానవహారం)





వికారాబాద్,మేజర్‌న్యూస్ (జనవరి20)ఃవికారాబాద్ పట్టణంలో ఆధ్యాత్మిక సేవా మండలి ఆధ్వర్యంలో శనివారం నాడు ఉదయం ప్రైవేట్ విద్యా సంస్థల విధ్యార్థులతో భారీ మానవహారం( రామహారం) నిర్వహించారు.స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా నుండి ఎం ఆర్ పి చౌరస్తా వరకు రోడ్డు కు ఇరువైపుల విద్యార్థులు మానవహారంగా నిలబడి జై శ్రీరాం..జై శ్రీరాం..అంటు నినాదాలు చేస్తూ పట్టణమంతా హోరెత్తించారు.విద్యార్థులు కాషాయ జెండాలు చేతబట్టి నినాదాలు చేస్తూంటే రోడ్లన్నీ కాషాయ జెండాలతో అలంకరించగా పట్టణ మంతా కాషాయమైనది.విద్యార్థులు రోడ్డుకు ఇరువైపుల నిలబడి నినాదాలు ఇస్తుంటె ఆధ్యాత్మిక సేవా మండలి కార్యకర్తలు రోడ్డు పై నినాదాలు ఇస్తూ పట్టణమంతా ఈ నెల 22 వ తేదీన అయోధ్యలో జరిగే శ్రీరామ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం గురించి తెలిసేలా నినాదాలు చేశారు.విశ్వ మానవ శ్రేయస్సు కోసం చేసిన ఈ కార్యక్రమంలో అయోధ్యలో శ్రీ రామ మందిర నిర్మాణం,శ్రీరామ విగ్రహ ప్రతిష్ట చారిత్రక ఘట్టాలని,ఐదు వందల సంవత్సరాల కల సాకారమైన ఈ సందర్భాన్ని యావత్ ప్రపంచం లోని హిందువులు గొప్ప పండుగలా జరుపుకోవాలని పలువురు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు, అధ్యాపకులు,కరెస్పాండెంట్లు,సెవామండలి కార్యకర్తలు,ఆధ్యాత్మిక సేవా మండలి అధ్యక్షులు రాజు,మాధవ రెడ్డి, వెంకట, విద్యా సంస్థల ప్రతినిధులు జయదేవ్, శ్రీనివాస్,నాగయ్య, వెంకట్ రెడ్డి, వేణుగోపాల్, బసవరాజ్,చంద్ర శేఖర్ రెడ్డి,తిరుమలేశ్,తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23న పరిగిలో మెగా జాబ్‌మేళ

★జిల్లాలోని నిరుద్యోగులు మెగా జాబ్‌మేళను సద్వినియోగం చేసుకోవాలి

★జిల్లా ఉపాధి కల్పన అధికారి షేక్ అబ్దుస్ సుభాన్



వికారాబాద్,మేజర్‌న్యూస్(జనవరి20)ఃనిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించించెందుకు గాను పరిగి పట్టణంలో ఈనెల 23 ( మంగళవారం) ఉదయం 10:00 గంటలకు మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ 50 కంపెనీలలో 5 వేల మంది నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు గాను పరిగి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెం. 1 లో ఈనెల 23న మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్ ఎస్ సి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, ఎంబీఏ, ఎంసీఏ, బి ఈ, బిటెక్ విద్యార్హతలు గల అభ్యర్థులు జాబ్ మేళాలో పాల్గొని తమ అర్హత మేరకు ఉపాధి పొందాలని ఆయన సూచించారు. వైద్య రంగం, మార్కెటింగ్, భవన నిర్మాణరంగం, రిటైల్, ఫైనాన్స్, అకౌంట్స్ ఇలాంటి ప్రైవేట్ రంగాలలో పరిశ్రమల యాజమాన్యాలు వారికి అవసరమైన సిబ్బందిని ఎంపిక చేసుకోనున్నారని ఆయన తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు అధిక సంఖ్యలో జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆయన సూచించారు. ఇతర వివరాలకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్ ను 9676047444, 9182477163, 6305197076 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

# సమాచారం ఇవ్వలేదు

★ అందుకే సమావేశం బహిష్కరించాం ★ సర్పంచు, ఎంపిటీసీల అవేదన



తాండూరు రూరల్ (జనవరి 20)ః ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి సన్మానం చేసే విషయమై తమకు ఎంపీపీ, ఎంపీడీఓలు సమాచారం ఇవ్వలేదని ఎంపీటీసీ సర్పంచులు అవేదన వ్యక్తం చేశారు. శనివారం కొందరు సర్పంచు, ఎంపీటీసీలు మండల సర్వసభ్య సమావ్రేశంను బహిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... తాండూరు మండల నర్వనభ్య సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి సన్మానం చేసే విషయమై తమకు సమాచార ఇవ్వలేదని అన్నారు. ఎమ్మెల్యే అంటే గౌరవం అని...కానీ కొందరు ఎమ్మెల్యేను తప్పుదోవపట్టిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే సమయం ఇస్తే వార్డు సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలతో పెద్ద ఎత్తున సన్మానం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు రాజప్పగౌడ్, రాములు, మధన్‌మోహన్, సాయిలు, నాగప్పు, ఎంపీటీసీ నరేందర్‌రెడ్డి, వసంత్ కుమార్, శాంతు నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- గ్రామ అభివృద్ధికి పాటుపడుదాం
- శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్





కొందుర్గు, మేజర్ న్యూస్ ( జనవరి 20 ) : గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం కొందుర్గు మండల పరిధిలోని బైరంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితి భవన ప్రారంభించిన శాసన సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడుదాం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఇందిరమ్మ రాజ్యంతోనే బడుగుబలహీన వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరవేర్చేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజలందరు సంఘటితమై గ్రామ అభివృద్ధిలో బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించెందుకు అన్ని విధాలుగా కృషి చేస్తానని అన్నారు. అర్హులైన అబ్దిదారులకు గృహలక్ష్మీ, తెల్లరేషన్ కార్డులు కొత్తపించన్లను ఇచ్చెందుకు కృషి చేస్తామని తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అన్ని రంగాలను అభివృద్ది చేసేందుకు చర్యలు తీసుకుంటామని కోరారు. ఈ కార్యక్రమంలోఎంపిడిఓ ఆంజనేయులు, ఎమ్ఆర్ఓ రమేష్‌కుమార్, సర్పంచ్ ఆంజనేయులు,ఎంపిటిసి భారతమ్మ,సర్పంచులు లింగం గౌడ్, రామ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రాంచెంద్రయ్య,జహంగీర్, మల్లేష్ గౌడ్, అంజిరెడ్డి, మోహన్‌రెడ్డి, జ్వితేందర్, శ్రీను, హమీద్, మంత్రి మల్లేష్, ఉపసర్పంచ్, నర్సిములు, శేఖర్,నర్సిములు, సిద్దు,తదితరులు పాల్గోన్నారు.

## కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్రయాణికుడి వద్ద 40 కేజీల గంజాయి పట్టివేత

### గంజాయి తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి20):కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రైల్లో 40 కేజిల గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని శనివారం తాండూరులో వికారాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు.అతని వద్ద నుంచి 40 కేజీల గంజాయిని స్వాదీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేశారు.పూర్తి వివరాల్లోకి వెళితే....వికారాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ డా. నవీన్ చంద్ర ఆదేశాల మేరకు భువనేశ్వర్ నుంచి పూణే వెళ్లే కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైల్లో వికారాబాద్ డీటీఎఫ్ సీఐ ధన్వంత్ రెడ్డి, ఎస్ఐ కోటేశ్వర్ల, తాండూరు ఎక్సైజ్ సీఐ అనంతయ్య, ఎస్ఐలు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో పూణేకి చెందిన శామ్యూల్ పాటిల్ అనే వ్యక్తి గంజాయి ప్యాకెట్లను తరలిస్తున్నట్లు గుర్తించారు.అతని వద్ద నుంచి దాదాపు 40 కేజీల గంజాయి ప్యాకెట్లను స్వాదీనం చేసుకున్నారు.పట్టుబడిన గంజాయి విలువ రూ.12లక్షల వరకు ఉంటుందని జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్ చంద్ర తెలిపారు.జిల్లాలో ఎలాంటి గంజాయి మరియు డ్రగ్స్‌లాంటి నిషేధిత పదార్థాలు రవాణా మరియు అమ్మకం చేపట్టిన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బిఎంసిలో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష

### కార్పొరేషన్ అధికారులతో మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 20); మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శనివారం అధికారులతో కలిసి బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... కార్పొరేషన్ సమస్యలన్నీ పరిష్కారమైనట్టేనా కానీ యోడల అందరం కలిసికట్టుగా సమస్యలను పరిష్కరించు కుందామని సూచించారు. ఈ సమీక్ష కార్యక్రమంలో కమిషనర్ సుమన్ రావు డి ఈ జ్యోతి, ఏఈ లు బిక్కు నాయక్, వినీల్ గౌడ్, టీ పీ ఎస్ మాలప్ప ఆర్వో చంద్రశేఖర్ రెడ్డి, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా బూతు స్థాయి అధికారులు పనిచేయాలి

**- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి - వికారాబాద్ సంఘం లక్ష్మీబాయి పాఠశాలలో ఏర్పాటుచేసిన ఓటరు నమోదు కేంద్రన్ని సందర్శించిన కలెక్టర్**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి20):ఓటర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా బూతు స్థాయి అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు. జనవరి 20, 21 తేదీలలో నిర్వహించే ప్రత్యేక ఓటురు నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన సంగం లక్ష్మీబాయి ఉన్నత పాఠశాలల ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరాన్ని సందర్శించారు.ఓటరు నమోదు, ఓటర్ ఐడి కార్డులో చేర్పులు, మార్పులపై వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని బిఎల్‌ఓ లకు ఆయన సూచించారు.ఓటరుగా రెండుసార్లు నమోదు అయినట్లయితే వాటిని పరిశీలించాలని అదేవిధంగా 20 సంవత్సరాలు దాటిన వ్యక్తులు ఓటరుగా నమోదు చేసుకుంటున్నట్లు అయితే వాటిని కూడా క్షుణ్ణంగా పరిశీలించి ధ్రువీకరించాలని తెలిపారు.ఓటరు జాబితాలో తొలగింపులు, దిద్దుబాట్లకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆన్లైన్ లో ద్వారా వస్తున్న దరఖాస్తులపై ఆయన బిఎల్‌ఓ లను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ తహసిల్దార్ లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

## పట్టుబడ్డ అక్రమంగా నిలువ ఉంచిన 108 క్వింటాళ్ల రేషన్ బియ్యం





దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 20): కొడంగల్ మండలంలోని కస్తూరి పల్లి గ్రామ శివారు లో మరియు దౌల్తాబాద్ మండలంలోని అంతరం గుండల్ గ్రామాలలో ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ ఉన్నాయని పక్కా సమాచారంతో వికారాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ ఇంచార్జ్ ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్ మరియు బృందం కొడంగల్ మరియు దౌల్తాబాద్ పోలీస్ లు కలిసి దాడులు నిర్వహించారు. మూడు చోట్లా సుమారు 108 క్వింటాల్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకొని సివిల్ సప్లే డిప్యూటీ తహసీల్దార్ గణపతి గ సమక్షంలో పంచానామా నిర్వహించి ఆయ పోలీస్ స్టేషన్ ల నందు కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ చంద్రశేఖర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం - అతి వేగానికి ముగ్గురు బలి ఇద్దరికీ గాయాలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి20):కారు అతి వేగంగా నడిపి రోడ్డు పక్కన ఉన్న రేలింగ్ కు ఢీకొట్టడంతో ఇద్దరు యువకులతో పాటు ఓ మహిళ మృత్యువాత పడ్డారు.మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.ఈ ఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధి మామిడిపల్లి గ్రామం వద్ద శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది.పోలీసుల కథనం ప్రకారం.హైదరాబాద్ గోల్కొండ హుస్సేనీ ఆలంకు చెందిన మొహమ్మద్ సాజిద్ అతని స్నేహితులు నలుగురితో కలిసిమామిడిపల్లి గ్రామం ఆదాని ఏరో స్పేస్ కంపెనీ దగ్గర, హార్వేర్ పార్క్-2 వద్ద బలెనో కారు వాహనాన్ని అతివేగంగా మరియు నిర్లక్ష్యంగా నడపడం ద్వారా రోడ్డు పక్కన ఉన్న రేలింగ్ కు ఢీ కొట్టడంతో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు ఓ మహిళ మృతి చెందగా,మరో ఇద్దరు గాయపడ్డారు. మృతి చెందిన వారిలో మొహమ్మద్ సాజిద్(18) గోల్కొండ, మహమ్మద్ అక్బర్ (22) రాజేంద్రనగర్, నజియా బేగం(23) లంగర్ హౌస్ గా గుర్తించి మృతదేహాలను ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.గాయపడిన ఇద్దరిలో ఓ మహిళ, యువకుడు ఉన్నారు. నయీముద్దీన్ (21) రాజేంద్రనగర్, ముస్కాన్ మెహ్రాజ్ (22)టోలిచౌకి గా గుర్తించి క్షతగాత్రులను మైలార్ దేవ్ పల్లి శ్రీనివాస ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటన 19వ తారీకు రాత్రి 11:30 గంటల నుంచి 20వ తారీకు మధ్య ప్రమాదం జరిగి ఉండవచ్చని పోలీసులు అంచనా వేశారు. రాజ్ మహమ్మద్ ఫిర్యాదుతో పహాడి షరీఫ్ పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేపట్టారు.

# సర్వసభ్య సమావేశంలో చర్చించిన సమస్యలను పరిష్కరించాలి : ఎమ్మెల్సీ

- అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలి: ఎమ్మెల్యే
- సర్వసభ్య సమావేశంలో కొన్ని సమస్యలను దృష్టికి తెచ్చిన ప్రజా ప్రతినిధులు





తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 20)ః ప్రతి మూడు నెలలకోసారి అయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సర్వసభ్య సమావేశంలో చర్చించి పరిష్కారానికి కృషి చేయాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం తాండూరు మండల పరిషత్ కార్యాలయంలో తాండూరు ఎంపీపీ ఎస్.అనితాగౌడ్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డిలు మాట్లాడుతూ.. గ్రామాల్లో సమస్యలను అధికారులు సమన్వయంతో పరిష్కారానికి కృషి చేయాలన్నారు. తాండూరు నియోజకవర్గాన్ని సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి పరిచేందుకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ. 10 కోట్లు కేటాయించిందని, అట్టి నిధులతో ఆయా గ్రామాలను అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తామని అన్నారు. అంతకుముందు ఉద్దండాపూర్ సర్పంచ్ కౌసలయ్యబాయి మాట్లాడుతూ... తమ గ్రామంలోని పాఠశాల ల్లో ఉపాధ్యాయుల సంఖ్యను పెంచాలని అన్నారు. కరన్‌కోట్ గ్రామంలో జనాభా ఎక్కువగా ఉన్నందునప్రజల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసేందుకు ఎంపీటీసీలు రాజ్‌కుమార్, శివకుమార్‌లు కోరారు. చెంగోల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఆవరణలో విద్యార్థులు క్రీడా పోటీలను ఆవరణ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పాఠశాల ముందున్న రాళ్లగుట్టను తొలగించి సమస్యను పరిష్కరించాలని ఎంపీటీసీ రత్నమాల కోరారు. మూడేళ్లుగా సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాంజాపూర్‌గ్రామంలో రేషన్ కార్డులో ఒక వ్యక్తి పేరు చనిపోయినట్టు ఉందని, అట్టి వ్యక్తి బతికున్నప్పటికీ డీలర్ మాత్రం వారికి రావాల్సిన సరుకులను అందించడం లేదని, ఈ విషయంపై పలుమార్లు రెవెన్యూ అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదని సర్పంచ్ జి.లలిత, సమావేశం దృష్టికి తేగా, వెంటనే తహసీల్దార్ తారాసింగ్ జోక్యం చేసుకుని త్వరలోనే సమస్య పరిష్కరిస్తా మన్నారు. ఐదేళ పాటు తాము సర్పంచ్‌గా ఉండి గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకున్నామని, కొంతమంది కార్యకర్తలు రాజకీయం ।చేయడం సమంజసం కాదని సర్పంచ్ లలిత పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకని గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు పరిష్కరించేలా చూడాలన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థలకు సరైన నిధులు రాకపోవడంతో నిర్వీర్యం అయ్యాయని, మరో ఆరు నెలలపాటు ఎంపీటీసీల పదవీ కాలం ఉన్నందున వెంటనే ప్రభుత్వం నిధులు మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని ఎల్మకన్నె పీఏసీఎస్ ఛైర్మన్ రవీందర్ గౌడ్ కోరారు. స్థానిక ఎమ్మెల్యేతాండూరు మండల అభివృద్ధికి నిధులు కేటాయిస్తారని తాము ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఎస్.అనితాగౌడ్, వైస్ ఎంపీపీ స్వరూపా, ఎంపీటీసీలు శాంత్‌కుమార్, రత్నమాల, సీతాబాయి, నర్సమ్మ, సర్పంచ్‌లు మేఘునాథ్‌గౌడ్, పద్మమ్మ,సౌభాగ్య, అనూష, సావిత్రిబాయి, విజయలక్ష్మి, జగదీశ్వర్, దశరథ్, ఎంపీడీవో సుదర్శన్‌రెడ్డి, పంచాయతీరాజ్ డీఈ వెంకట్‌రావు,ఏశఈలు నందిని, సాయిప్రణీత్, వ్యవసాయాధికారి రజిత, ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్యాంసుందర్ రావు, అధికారులు తదితరులు పాల్లొన్నారు. అనంతరం సర్పంచ్‌లు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డిని సన్మానించారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఎంపీపీఅనితాగౌడ్ అధ్యక్షతన సమావేశానికి వచ్చిన సర్పంచ్‌లను సన్మానించారు.

# శాంతి భద్రతల పరిరక్షణకే కార్డన్ సెర్చ్

★వికారాబాద్ డీయస్పీ నర్సింలు

★వికారాబాద్ పట్టణంలోని సుభాష్‌నగర్‌కాలనీలో కార్డన్‌సెర్చ్

★సరైనపత్రాలులేని 44 టూ వీల్లర్స్,ఒక ఆటో సీజ్





వికారాబాద్,మేజర్‌న్యూస్(జనవరి20)ఃశాంతి భద్రతల పరిరక్షణకే కార్డన్ సెర్చ్ నిర్వహించామని వికారాబాద్ డీయస్పీ నర్సింలు తెలిపారు.శనివారం సాయంత్రం వికారాబాద్ పట్టణంలోని సుభాష్‌నగర్‌కాలనీలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు.కాలనీలో దాదాపు 200 ఇళ్లలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు.ఈ కార్డన్ సెర్చ్‌లో సరైన పత్రాలు లేని 44 టూ వీల్లర్స్,ఒక ఆటోను సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....కాలనీవాసులు మత్తు పదార్థాలు,డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని తెలిపారు.అదే విధంగా ద్విచక్ర వాహనాలపై ప్రయాణాలు చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మట్ ధరించాలని ఆయన సూచించారు.కాలనీలో ప్రతి ఇంటి దగ్గర సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.కాలనీలో ఏవరైన కొత్త వ్యక్తులు అనుమానస్పధ ంగా సంచరిస్తే 100కు డయల్ చేయాలని ఆయన సూచించారు.ఈ కార్డన్ సెర్చ్‌లో వికారాబాద్ టౌన్ సీఐ టి.శ్రీను,మొమిన్‌పేట్ సీఐ ఆంజనేయులు,ధారూర్ సీఐ రామకృష్ణ,7 మంది ఎస్‌లు,5 మంది ఎఎస్ఐలు,70 మంది కానిస్టేబుళ్లు,తదితరులు పాల్గొన్నారు.

# యువతీ, యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

ప్రత్యేక ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించిన తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్



కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 20): ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా యువతీ, యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ అన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా శనివారం కొడంగల్ మండలంలోని ఇందనూర్, రావుల్‌పల్లి, చిన్ననందిగామ, పెద్దనందిగామ, చిట్లపల్లి, పర్సాపూర్, కొడంగల్ తదితర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించి ఓటరు నమోదుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయా గ్రామాల్లో కొత్తగా ఓటరు జాబితాలో చేరేందుకు సమర్పిస్తున్న పత్రాలను పరిశీలించారు. బూత్ లెవల్ అధికారులకు పలు సలహాలు, సూచనలు చేశారు. కొత్తగా ఓటరు జాబితాలో చేరదల్చుకునే వారి చిరునామాలో మార్పు, తప్పుడు పేర్ల సవరణను జాగ్రత్తగా పరిశీలించి దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు.



# అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్టాపన....

★22 సోమవారం వ్యాపార సముదాయాల బందుకు ఉత్సవ కమిటీ పిలుపు

కోటపల్లి,మేజర్‌న్యూస్(జనవరి20):ప్రపంచవ్యాప్తంగా ప్రతి హిందువు 1000 కళ్ళతో ఎదురుచూస్తున్న అపూర్వమైన ఘట్టం శ్రీరామ జన్మభూమి అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఈ కార్యక్రమంలో ప్రతి హిందువు భాగస్వాములు కావాలనే సదుద్దేశంతో కోట్పల్లి మండల కేంద్రంలో హనుమాన్ మందిరం వద్ద ఉత్సవాలు జరిపేందుకు హిందూ ఉత్సవ కమిటీ పెద్దలు నిర్ణయించారు.

★భక్తి పరవశంతో మారుమోగాలి..

ఉదయం మండల కేంద్రంలోని అన్ని దేవాలయాల్లో పూజ అర్చన కార్యక్రమాల అనంతరం 9:30 నిమిషాలకు అల్పాహారం హనుమాన్ మందిరం వద్ద ఏర్పాటు చేయబోయే ఎల్ఈడి స్క్రీన్ వద్ద అయోధ్య విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించవచ్చు. అనంతరం పిల్లలచే సంస్కృతిక కార్యక్రమాలు భోజన కార్యక్రమం ఉంటుందన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రతిష్టాపన కార్యక్రమం పూర్తయిన తర్వాత వేద పండితులచే ఆశీర్వచనం. తదుపరి మహా అన్న ప్రసాద వితరణ అన్న ప్రసాద కార్యక్రమం ఉంటుంది. అనంతరం పురవీధుల గుండా శ్రీరాముల వారి శోభాయాత్రముగిసిన తర్వాత అన్ని దేవాలయాల్లో దీప ఉత్సవాలు అనంతరం బాణాచాంచాతో దీపావళి తలపించేల సంబరాలు నిర్వహించి ముగింపు కార్యక్రమాన్ని చేయడం జరుగుతుంది. కావున ఉత్సవ కమిటీ స్థానిక వ్యాపార వాణిజ్య సంస్థల సంఘాల సమిష్టి నిర్ణయంతో జనవరి 22 సోమవారం అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతున్న సందర్భంగా కోటపల్లి మార్కెట్ స్వచ్ఛందంగా బంద్ పాటించి మండల కేంద్రంలో జరిగే ఉత్సవాల్లో ప్రతి ఇందు బంధువులందరూ పాల్గొనాలని శ్రీరాముల వారి శోభాయాత్రను విజయవంతం చేసి అనంతరం ఏర్పాటు చేసిన అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొనాలని హిందూ ఉత్సవ కమిటీ పిలుపునిచ్చింది.

# జిల్లాలో నేరాలు తగ్గుటలో,జరిగిన నేరాలను వెంటనే చేధించుటలో సెంట్రల్ క్రైమ్ స్టేషన్ అధికారులు ముఖ్య పాత్ర పోషించాలి

★జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి20)ఃజిల్లాలో నేరాలు తగ్గుటలో,జరిగిన నేరాలను వెంటనే చేధించుటలో సెంట్రల్ క్రైమ్ స్టేషన్ అధికారులు ముఖ్య పాత్ర పోషించాలని జిల్లా ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి తెలిపారు.శనివారం ఆయన జిల్లా పోలీస్ కార్యాలయంలోని తన చాంబర్‌లో సంవత్సర తనిఖీల్లో భాగంగా సిసిఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సిసిఎస్‌కు సంబంధించిన పలు రికార్డ్స్ ను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ......సిసిఎస్ అధికారులు జిల్లాలో జరిగే క్రైమ్ పైన అవగాహన కలిగి ఉండాలి,నేరస్థులపైనా పకడ్బంధిగా నిఘా పెట్టాలన్నారు.జిల్లాలో జరిగిన క్రైమ్‌ను చేధించుటలో ముఖ్య భూమిక పోషిస్తూ, జిల్లా పోలీస్ అధికారులకు కేసులలో మెళుకువలు తెలియజేయాలన్నారు.పదే పదే నేరాలకు పాల్పడే నేరస్థులపైనా రికార్డులు నమోదు చేసి వారికి కౌన్సిలింగ్ లు ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి,సిసిఎస్ సీఐలు బల్వంతయ్య,బాలస్వామి,డిసిఆర్‌బి సీఐ వెంకటేశం,సిబ్బంది,పాల్గొన్నారు.



నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఘట్కేసర్ వెళ్లే రోడ్డులో శ్రీ లక్ష్మీనరసింహ వుడ్ వర్క్స్ షాప్ ను చైర్మన్ చంద్రారెడ్డి శనివారం ప్రారంభించారు. మారుతున్న నేటి కాలానికి అనుగుణంగా ప్రతిఒక్కరు స్వంత ఉపాధి దిశగా చిన్నస్థాయి పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఎదుగాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన సూచించారు. కార్యక్రమంలో నాయకులు నాగేందర్, శ్రీనివాసరెడ్డి, శీను, పాల్గొన్నారు. కీసర,మెజర్ న్యూస్:

## దొడ్లపహాడ్ గ్రామపంచాయతిలో జిపిడిపి గ్రామసభ

★సర్పంచ్ గజ్జె విజయనిరంజన్‌గౌడ్ ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామసభకు హాజరైన ప్రజలు, పాలకవర్గసభ్యులు, ఎంపిడిఓ రాఘవులు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 20) : మాడ్గుల మండలం దొడ్లపహాడ్ గ్రామపంచాయతిలో శనివారం జిపిడిపి గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గజ్జె విజయనిరంజన్‌గౌడ్, పంచాయతి కార్యదర్శి భానుశ్రీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ రాఘవులు, గ్రామపంచాయతి 1వ వార్డుసభ్యులు ఏదుల మల్లేష్‌గౌడ్, పాలకవర్గసభ్యులు, గ్రామస్థులు హాజరయ్యారు. ఈసందర్భంగా గ్రామాభివృద్ధికి సమకూర్చుకోవాల్సిన నిధులు, భవిష్యత్ ప్రణాళికపై గ్రామస్థుల సమక్షంలో చర్చించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయనిరంజన్‌గౌడ్, వార్డుసభ్యులు ఏదుల మల్లేష్‌గౌడ్‌లు మాట్లాడుతూ అధికారులు, ప్రజలు, ప్రజాప్రతినిధుల సమిష్టి కృషితోనే గ్రామాభివృద్ధి సాధ్యపడుతుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరుచేసిన నిధులతో పాటు స్థానిక వనరులను సద్వినీయోగం చేసుకొని తమ దొడ్లపహాడ్ గ్రామాభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామపంచాయతి ఆధ్వర్యంలో ఏర్పాటుచేస్తున్న నర్సరీని సర్పంచ్, పాలకవర్గసభ్యులు, పంచాయతి కార్యదర్శితో కలిసి ఎంపిడిఓ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్‌అసిస్టెంట్ లాలయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థల సేవలు సద్వినియోగం చేసుకోవాలి

శెట్టి పెల్లి సర్పంచ్ ఎగిరిశెట్టి గోదాదేవి సత్యం







ఆమనగల్లు, మేజర్ న్యూస్ జనవరి 20 : గ్రామీణ ప్రాంతాల లోని దివ్యంగుల కోసం సర్వ్ స్వచ్ఛంద సంస్థ సేవలను సద్వినియోగపరచుకోవాలని శెట్టిపల్లి గ్రామ సర్పంచ్ గోదాదేవి సత్యం అన్నారు. శనివారం గ్రామంలోని దివ్యాంగులకు సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా బస్సు పాసులు, దుప్పట్లు, కుట్టుమిషన్, మోటార్స్ దివ్యాంగుల విద్యార్థులకు నోట్ బుక్ ల ను పంపిణీ చేశారు. అదేవిధంగా ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కామినేని ఆసుపత్రి నుంచి వచ్చిన వైద్యులు 120 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ మాట్లాడుతూ సర్వ్ అనే స్వచ్ఛంద సంస్థ దివ్యాంగుల కోసం చేస్తున్న సేవలను వినియోగించుకొని అభివృాఎద్ధి చెందాలన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులను సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వెంకటయ్య, దివ్యాంగుల సంఘం నాయకులు రామచంద్రయ్య, సంస్థ డైరెక్టర్ డి. అనిల్ కుమార్, సొసైటీ అధ్యక్షురాలు మీనాక్షి, శ్రీనివాస్, ధనలక్ష్మి, సురేష్, ప్రేమలత దివ్యాంగుల అధ్యక్షుడు రామచంద్రయ్య పాల్గొన్నారు.

## పల్లెప్రగతి ద్వారా సర్పంచ్‌లకు ఏంతో గుర్తింపు

★సర్పంచుల సేవలను అభినందించిన ఎమ్మెల్యే సభితాఇంద్రారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 20) : గత ప్రభుత్వ హాయంలో చేపట్టిన అభివృద్ధి పనుల ద్వారా ఎన్నో ఫలితాలు సాధించామని అందుకు క్షేత్ర స్థాయిలో సర్పంచులు , ఎంపిటిసిలు పాలకవర్గం , అధికారులు శక్తివంచన లేకుండా కృషిచేశారని మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితాఇంద్రారెడ్డి అభినందించారు. శనివారం కందుకూరు మండల పరిషత్ సామావేశ మందిరంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసిఆర్ చేపట్టిన పల్లే ప్రగతి ద్వారా సకల సౌకర్యాలు కల్పించబడ్డాయని, స్వచ్ఛ గ్రామాలు తీర్చిదిద్దబడ్డాయని అన్నారు. గ్రామాలలో నర్సరీలు, క్రీడా ప్రాంగణాలు,వైకుంఠ దామాలు, రైతు వేదికలు ఏర్పాటు చేయడం గొప్ప విషయమని తెలిపారు. అదేవిధంగా పాఠశాలల రూపురేఖలు మార్చే మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా మండలంలో అనేక పాఠశాలలను తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మెడికల్ క ళాశాలను కందుకూరు కు తీసుకువచ్చి విద్యా నిలయంగా, విద్యా హబ్‌గా మార్చామని అన్నారు. ఫార్మాలో భూములు కొల్పొయిన రైతులకు ఇచ్చిన ఇండ్ల స్థలాల పొజిషన్ ఇప్పిండానికి కృషిచేస్తామన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

### మృతురాలి కుటుంబానికి జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ ఆర్థిక సహాయం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 20): కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి గ్రామానికి చెందిన చెంచు ఎల్లమ్మ గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శనివారం మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న కడ్తాల్ జడ్‌పిటిసి, రంగారెడ్డి జిల్లాపరిషత్ గ్రామీణాభివృద్ధిశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు జర్పుల దశరథ్‌నాయక్, మక్తమాధారం సర్పంచ్ ముదివెంటి సులోచనసాయిలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎల్లమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబీకులను పరామర్శించి తన కుమారుడి స్మారకార్థం ఏర్పాటుచేసిన జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎల్లమ్మ కుటుంబీకులకు జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ అందజేశారు. ఎల్లమ్మ మృతదేహానికి నివాళులర్పించినవారిలో ఉప సర్పంచ్ శారదా పాండు, వార్డు సభ్యులు శీను, ప్రేమ్, సుశీల దేవుల చెంచు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, జెడిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్, నాయకులు పాండు, చందు, రాములు, జంగయ్య, రాజు పాల్గొన్నారు.

### డిసిసి ఉపాధ్యక్షుడు జిల్లెల వెంకట్‌రెడ్డికి ఎమ్మెల్యే వీర్లపల్లి పరామర్శ



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 20): నందిగామ మండల కేంద్రానికి చెందిన జిల్లా కాంగ్రెస్‌కమిటి ఉపాధ్యాక్షులు జిల్లెల రాంరెడ్డి గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతున్నారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శనివారం కాంగ్రెస్ నందిగామ మండల అధ్యక్షులు జంగా నర్సింహులు, ఎంపిటిసి కొమ్ము కృష్ణ, చంద్రపాల్ రెడ్డి, కుమార్‌గౌడ్ తదితరులతో కలిసి రాంరెడ్డిని పరామర్శించారు. ఈసందర్భంగా ఆరోగ్య పరిస్థితి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నందిగామ గ్రామకమిటి అధ్యక్షుడు పిట్టల రాములు ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పిఆర్ డిఈగా శ్రీనివాస్ రెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ జనవరి 20 : ఆమనగల్లు సబ్ డివిజన్ పంచాయతీరాజ్ డీఈఈ గా శ్రీనివాస్ రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఆమనగల్లు డి ఈ గా పనిచేస్తున్న యాదగిరి పదోన్నతి పై మహబూబ్ గర్ జిల్లా కేంద్రానికి వెళ్లారు. హయత్ నగర్ లో ఏఈ గా పనిచేసిన శ్రీనివాస్ రెడ్డి పదోన్నతి పై డి ఈ గా ఆమనగల్లుకు వచ్చారు.

### ఆమనగల్లులో మంత్రి దామోదర రాజనర్సింహకు ఘన స్వాగతం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ జనవరి 20 : రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహను మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం నాగర్ కర్నూలు జిల్లాకు ఆమనగల్లు గుండా వెళ్తున్న ఆయనను కాంగ్రెస్ కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ తరువున ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మనయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కృాఎష్ణ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నేనావత్ రవీందర్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు వస్పుల శ్రీశైలం, ఖాదర్, తాలూకా కార్యదర్శి అలిమ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఫరీద్, సోషల్ మీడియా కన్వీనర్ నాసర్, రాఘవేందర్, అందేకర్ రాజు, శ్రీధర్, కొండల్ రెడ్డి, శివాజీ, పాల్గొన్నారు.

## యాచారం ప్రభుత్వ పాఠశాలలో డైరీ. స్టిక్కర్ క్యాలెండర్

▶▶ వాల్ క్యాలెండర్ పంపిణీ ▶▶ పిఆర్‌టియు మండల అధ్యక్షుడు మర్రిపల్లి మహేష్ యాదవ్



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 20): యాచారం మండల ప్రభుత్వ పాఠశాలలో పి ఆర్ టి యు సంఘం ఆధ్వర్యంలో 2024 సం. డైరీలు. వాల్ క్యాలెండర్. స్టిక్కర్ క్యాలెండర్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం అనంతరం పిఆర్టియు మండల అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ ఎఫ్ ఎన్ ఎల్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న బదిలీలను. పదోన్నతులను వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వానికి అప్పీలు చేశారు. ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన సిపిఎస్ ను రద్దుపరిచి ఎన్నికల మేనిఫెస్టో లో చెప్పిన మాట ప్రకారం ఓ పి ఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు భోజయ్య. ప్రధాన కార్యదర్శి యాదగిరి. రాష్ట్ర బాధ్యులు తిరుమలేష్. యుగంధర్. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### అడిషనల్ కలెక్టర్‌కు గిరిజన సంఘాల నాయకుల సత్కారం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 20): మంచి ర్యాల అడిషనల్ కలెక్టర్ మోతిలాల్‌ను శని వారం మర్యా దపూ ర్వకంగా కలిసి సత్కరించినట్లు కడ్తాల్ మండలం మైసిగండికి చెందిన తెలంగాణ ట్రైబల్ ఏజెన్సీ ప్రొడక్టర్ దశరథ్‌నాయక్ తెలిపారు. ఈసందర్భంగా ఫింగర్‌ప్రింట్స్ సి.ఐ.డి రిటైర్డ్ డిఎస్‌పి ఎల్. హేమానాయక్‌తో కలిసి గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుచేయాలని అడిషనల్ కలెక్టర్‌ను కోరినట్లు ఆయన వివరించారు.